కథ

# అదృష్టవంతుడు

-డా॥ కె.వి.ఎస్ రామారావు

డియర్ హరీ,

నీకు లెటర్ వ్రాసి చాలా కాలమయింది. నువ్వు ఆస్ట్రేలియా వెళ్ళి అప్పుడే మూడేళ్ళయింది కదూ! టైం ఎంత ఫాస్ట్‌గా పరుగెడుతుందో! ఇప్పుడు నేను చాలా ఇబ్బందికర పరిస్థితిలో వుండి ఎవరిని సలహా అడగాలా అని ఆలోచిస్తుంటే నా బెస్ట్ ఫ్రెండ్‌వి నువ్వు గుర్తొచ్చావ్! గుర్తుందా, ఇదివరలో నువ్విచ్చిన సలహాలు ఎప్పుడూ బ్రహ్మాండంగా పనిచేసేవి. అందుకే నేను రాస్తున్నది జాగ్రత్తగా చదివి ఏం చేస్తే బాగుంటుందో చెప్పు.

..........................



అమెరికాలో ఓ కంప్యూటర్ కంపెనీ ఇప్పించిన వీసాతో వచ్చిన నాలుగు రోజుల్లోనే నాకు జాబ్ దొరికింది కాలిఫోర్నియాలో. మొదటి నెల రకరకాల టాక్సులు పోగా రెండు వేల డాలర్లు చేతికొచ్చినయ్. మాంఛి హుషారుగా ఇంటికి ఉత్తరం రాశా



## మళ్లీ రెడీ అంటున్న అనూ అగర్వాల్

'ఆషికి' సినిమాలో రాహుల్ రాయ్‌తో కలిసి నటించిన అనూ అగర్వాల్, తర్వాత మణిరత్నం 'దొంగ–దొంగ' లో తన నల్లటి వొళ్లు, సెక్సీ కళ్లతో ప్రేక్షకుల్ని బానే కవ్వించ గల్గింది. కానీ మధ్యలో తెరకి దూరమయినా, నటన ద్వారా వచ్చే ఫాలోయింగ్‌నీ, కిక్కునీ వదులుకోలేక మళ్లీ నటిస్తానని బోర్డు పెట్టింది. రేటు కూడా తగ్గించిందట.

ఐదొందలు డీడీ కూడా పంపించా. ఇంక రెణ్నెల్లు గడిచే సరికి మావాళ్ళు నాకు పెళ్ళి సంబంధాలు చూస్తున్నాం! అని రాశారు. ఇక్కడ మా కంపెనీలో నాతోపాటు ఇండియా నుంచి వచ్చినవాళ్ళు ఇంకా నలుగురు వున్నారు. వాళ్ళలో ఇద్దరు ఆపాటికే పెళ్ళి చేసుకోవటానికి ఇండియా వెళ్ళొచ్చారు. ఒకడికి అయింది. రెండోవాడికి పెళ్ళి కుదరకపోయినా ఆ జాబ్ హంటింగ్‌లో మాత్రం బోలెడంత ఎక్స్‌పీరియన్స్ వచ్చేసింది. వాళ్ళ అనుభవాల నించి నేను నేర్చుకున్నవి ముఖ్యంగా రెండు విషయాలు. ఒకటి: జాబ్ ప్రాస్పెక్ట్స్. పెళ్ళయ్యి ఇక్కడికి వచ్చిన నెలరోజుల్లోగా జాబ్ సంపాదించగలిగే పిల్ల కావాలి. రెండోది: వీసా విషయం. ఐడియల్ కాండిడేట్‌కి ఆల్రెడీ వీసా వచ్చి వుండాలి. కాని పక్షంలో కనీసం పాస్‌పోర్ట్ రెడీ చేసుకుని పెళ్ళయిన మర్నాడే వీసా కోసం ఎంబసీకి వెళ్ళేట్లుండాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ ఇదివరకు వీసా రిజెక్ట్ అయిన వాళ్ళను మాత్రం సెలెక్ట్ చేసుకోకూడదు. వాళ్ళు అగాధంలోకి జారిపడిపోతున్నవాళ్ళు. వాళ్ళకి చేయి అందించామా, మనల్ని కూడా కిందికి లాగేస్తారు! ఈ విషయాలు క్లియర్‌గా ఇంటికి రాసి వీలైనన్ని ఎక్కువ సంబంధాలు సెలెక్ట్ చేసి వుంచమన్నా. ఇక్కడికి వచ్చాక సరిగ్గా ఆర్నెల్లకి మూడు వారాల వెకేషన్‌లో ఇండియా వెళ్ళా.

నిజంగా అదో ఎక్స్‌పీరియన్స్. ఇంట్లోవాళ్ళంతా నన్ను ఏదో లోకంలోంచి వచ్చిన వాడిలాగా చూశారు. ఇంట్లో పులిలా అందర్నీ గడగడలాడించే మా నాన్న కూడా ఒక్కసారిగా నా చుట్టూ పిల్లిలాగా తోకాడించుకుంటూ తిరగడం మొదలు పెట్టాడు. బజార్న పోయేవాళ్ళందర్నీ పిలిచి నన్ను చూపించటం. మా వాడికక్కడ నెలకి రెండు లక్షల జీతం! అప్పుడే కారు కొన్నాడు. పెళ్ళయి వెళ్ళటంతోనే పెద్ద ఇల్లు కూడా కొనబోతున్నాడు అని చెప్పడం. అప్పుడు వాళ్ళ కళ్ళల్లో కనపడే జెలసీ– నాకు ఎంత గర్వాన్నిచ్చిందో చెప్పలేను! ఆ కళ్ళే నోళ్ళైవుంటే నన్ను తలా ఓ ముక్క కొరుక్కొని తినేవాళ్ళు – ఏదో నేచర్ టీవీ షోలో నాలుగు సింహాలు కలిసి ఓ దుప్పిని చీల్చుకుతిన్నట్టు.

ఇక పెళ్ళి చూపుల తతంగం నిజంగా ఓ టీవీ షోనే! ఎంత సర్రియల్‌గా వుందో! పెళ్ళిళ్ళ పేరయ్యల హడావిడి, పెళ్ళికూతుళ్ళ తండ్రులు, బాబాయిలు, అన్నలూ, తమ్ముళ్ళూ, అమ్మలూ, చెల్లెళ్ళూ... నానా జాతుల వాళ్ళూ కలగావుల గంగా, కంగాళీగా తోసుకుంటూ, నెట్టుకుంటూ, లాక్కుంటూ, పీక్కుంటూ.... అమెరికన్ ఎంబసీలో వీసా అప్లికేషన్ ఏరియాలా తయారైంది మా ఇల్లు. రోజుకో కొత్త సంబంధం వచ్చేది. అదివరకు సెలెక్ట్ చేసుకున్నవి చూడటానికే మతిపోతుంటే మళ్ళీ ఇవొకటి. కాకపోతే ఏ పుట్టలో ఏపాముందో చూడకపోతే ఎలా తెలుస్తుంది?

సరిగ్గా రోజుకో సంబంధం చొప్పున పది రోజుల్లో పది సంబంధాలు చూశా. నిజానికి మొదటి నాలుగు అయ్యేసరికే అంతా మిక్సప్ కావటం మొదలయ్యింది. ఒక అమ్మాయికి ఇంకో ఫామిలీని తగిలించటం, ఎవరెవరు ఏం చదివారో గుర్తు లేకపోవటం, అంతా అస్తవ్యస్తంగా తయారైంది ఇంక ఇలా కాదని ఓ నోట్ బుక్ తీసుకుని దాన్లో ఒక్కో సంబంధం, దాని తాలూకు వివరాలు అన్నీ తయారు చేశా. అందరూ పాస్‌పోర్టులు వున్న వాళ్ళే. ఐదుగురు ఇంజనీరింగ్ చేసినవాళ్ళు, ఇద్దరు డాక్టర్లు, మిగతా ముగ్గురూ బాగా ఆస్తిపాస్తులున్న వాళ్ళ పిల్లలు. వాళ్ళలో ఒకరి తండ్రి ఇదివరకెప్పుడో సినిమాల్లో యాక్ట్ చేసేవాడట. ఎవరికీ వీసాలు లేవు. ఇంజనీరింగ్ అమ్మాయిలెవరూ చూట్టానికి అంత బాగాలేరు. అయినా అదెవడిక్కావాలి? ఆ సినిమా యాక్టర్ కూతురు బాగా అందంగా వుంది. మా అమ్మకి ఎంతో నచ్చింది. కాని తను అమెరికా వచ్చాక కోర్సులు తీసుకుని చదివి జాబ్ సంపాదించడానికి కనీసం రెండేళ్ళు పడుతుంది. నెలకు రెండు వేలు వేసుకున్నా దాదాపు యాభై వేల డాలర్ల లాస్. వెర్రివెధవెవడన్నా పడతాడేమో కాని నేను కాదు! ఏమాత్రం మొహమాటం లేకుండా ఇంజనీరింగ్ అమ్మాయిల్ని తప్ప మిగిలిన వాళ్ళందర్నీ ఫస్ట్‌పాస్ లోనే కొట్టేశా. అలా మిగిలిన వాళ్ళలో ఒకమ్మాయి రెండేళ్ళ నుంచీ వర్క్ చేస్తోంది. కాకపోతే ప్రోగ్రామింగ్ కాదు. ఇద్దరు ప్రోగ్రామర్స్‌గా వర్క్ చేస్తున్నారు గానీ మరీ చిన్న కంపెనీల్లో ఆర్నెల్లు కూడా ఎక్స్‌పీరియన్స్ లేదు.

రెండు రోజులపాటు ఎటూ డిసైడ్ చేసుకోలేకపోయా. ఎన్ని రకాలుగా కాలిక్యులేషన్స్ చేసినా ఎవరు ముందుగా జాబ్ సంపాదించుకోగలరో ఎలా చెప్పటం? అయితే, మొదటినుంచీ నేను చాలా అదృష్టవంతుణ్ణి. నేను ఏ స్థితిలో వున్నానో చూసుకుంటే నేనే నమ్మలేకపోతుంటాను ఎప్పుడూ. ఎవరో దేవతలు ఎప్పటికప్పుడు నాకు అడక్కుండానే కొత్త కొత్త వరాలిస్తున్నారనుకుంటాను. వాళ్ళు ఇచ్చేటప్పుడు నేను తీసుకోకపోతే ఎలా? ఆ తెల్లవారే పెళ్ళిళ్ళ పేరయ్య హడావిడిగా వచ్చి ఓ శుభవార్త చెవిన వేశాడు. అమెరికాలో ఆల్రెడీ జాబ్ వచ్చి, అక్కడికి వెళ్ళటానికి వీసా కూడా వచ్చిన ఒక అమ్మాయి వుందిట. వాళ్ళు కూడా అర్జెంటుగ్గా పెళ్ళి చేయాలని చూస్తున్నారట. ఇంకేముంది 'మేడ్ ఫర్ ఈచ్ అదర్!' పెళ్ళి చూపులు కూడా దండగ. ముహూర్తం వెంటనే పెట్టెయ్యమన్నా. కాకపోతే పెద్దవాళ్ళు ఒప్పుకోలేదు. ఆరోజే పెళ్ళి చూపులూ, ముహూర్తాలు పెట్టుకోవటమూను. నేనా అమ్మాయిని సరిగ్గా చూడను కూడా చూడలేదు. అవసరం ఏముంది?

సరిగ్గా వారం రోజుల్లో ముహూర్తం కుదిరింది. అంతా హడావిడి. ఊరంతా దద్దరిల్లిపోయేటట్టు మా వూళ్ళోనే పెళ్ళి జరగాలని పట్టుబట్టాం. పెళ్ళి ఖర్చులు చెరిసగం. కట్నం డబ్బులో, మా వాటా పెళ్ళి ఖర్చులు పోగా కొంచెం మిగలొచ్చు. డబ్బొస్తుంటే ఎందుక్కాదనాలి?

సరిగ్గా రెండు రోజులకి పెళ్ళనగా ఓ అనుకోని సంఘటన జరిగింది. 'మేరేజెస్ ఆర్ మేడిన్ హెవెన్' అంటే ఏమిటో అప్పుడు అర్థమైంది. ఇరవై ఏళ్ళనుంచి అమెరికాలో సెటిలైపోయిన వాళ్ళొకళ్ళు వాళ్ళ అమ్మాయికి పెళ్ళి సంబంధాలు చూస్తున్నారు. ఆల్రెడీ అమెరికాలో వుంటున్న నన్ను గురించి వినటంతోనే పరుగెత్తుకొచ్చారు. అమ్మాయి అమెరికన్ సిటిజన్. కొన్ని మిలియన్ల ఆస్తి. ఎగిరి గంతేసే సంబంధం. మంచీ, మర్యాదా అని ఆలోచిస్తూ కూర్చుంటే తర్వాత జీవితాంతం బాధ పడాల. ఇలాంటి క్రిటికల్ డెసిషన్స్‌ని తల్లిదండ్రుల ఎమోషన్స్‌కి వదిలేస్తే తారుమారవ్వొచ్చు క్యాలిక్యులేషన్స్. ఎవడేం అనుకుంటే నాకేం! అయినా నేనుండబోయేది అమెరికాలో.

నీల్ (నీలిమ)కి నాకూ ముందు ఇంకో అమ్మాయితో అనుకున్న ముహూర్తానికే మ్యారేజ్ జరిగిపోయింది. ఇన్–లాస్ బోలెడు డబ్బు తీసుకుని



## అమీర్‌ఖాన్ పొదుపు

*బేరాలు లేకపోయినా ఇండస్ట్రీలో అందరూ చేతిలో సెల్యులార్ ఫోన్లు పట్టుకుని తిరుగుతూ ఉండగా అమీర్‌ఖాన్ మాత్రం ఇప్పటికీ మెసేజ్‌లు అందుకోవడం కోసం పేజర్ మాత్రమే వాడు కున్నాడు. అంతే కాకుండా ఖాళీ సమయాల్లో ఇంటికెనకాల కూరగాయలు కూడా పెంచుతున్నాడట. అడిగితే అమ్మడానికి కాదు బయట రేటు ఎక్కువ కదా! ఇంట్లో వాడుకోడానికే అని చెప్తున్నాడు.*

వచ్చినట్టున్నారు చిత్తు కాయితాల్లా వెదజల్లారు. అనుకున్న దానికంటే ఆర్భాటంగా జరిగిపోయింది పెళ్ళి. ఫైర్‌క్రాకర్స్‌తో వూరంతా మార్మోగిపోయింది. కార్లు పిచ్చికుక్కల్లా తిరిగాయ్ వూర్లో. మా చుట్టాలెవరూ నేలమీద కాలుపెట్టలేదు. మా అమ్మానాన్నా ఆకాశంలోనే నడిచారు. ఊళ్ళోవాళ్ళందరూ మమ్మల్ని చూసి భోరు భోరున ఏడ్చుకున్నారు. నా కాలేజ్ ఫ్రెండ్స్ కొంతమంది వచ్చారు పైకి నవ్వుతూ లోపల కుళ్ళుకుంటూ. నాకంటే బోలెడు మార్కులు వస్తాయనీ , నేనో చవటననీ నన్ను ఇన్నాళ్ళూ లోకువగా చూసినవాళ్ళంతా ఇప్పుడు నాకన్నా ఎంత తక్కువలో వున్నారో తెలుసుకుని వుంటారు! నా అదృష్టం ఎంతమందికి వస్తుంది?

పెళ్ళయిన వారం రోజుల్లోనే స్టేట్స్‌కి తిరిగొచ్చాం. నీల్ పేరెంట్స్ డెట్రాయిట్‌లో వుంటారు. కాలిఫోర్నియా నుంచి నేనూ అక్కడికి మూవ్ అయ్యాను. జాబ్ దొరకటం కష్టం కాలేదు. ఇండియన్స్ రన్ చేస్తున్న కన్సల్టింగ్ కంపెనీలు అక్కడా బోలెడు వున్నాయి. నీల్, నేనూ ఓ ఎపార్ట్‌మెంట్‌లో వున్నాం. ఐతే మా లైఫ్ 'బ్లో హాట్ బ్లో కోల్డ్' అనుకుంటాం. అలా వుండేది. లాంగ్వేజ్ బేరియర్ ఓ పెద్ద ప్రాబ్లం అయింది. తనకి తెలుగు మాట్లాడ్డం అస్సలు రాదు. చిన్న మాటలు మాత్రం అర్ధమవుతాయి. తన ఇంగ్లీష్ నాకు అర్ధమయ్యేది కాదు. ముఖ్యంగా ఆ ఇడియమ్స్, ఎక్స్‌ప్రెషన్స్ ఏమాత్రం అంతుపట్టక నేను వెర్రిమొహం వేసుకుని చూడాల్సొచ్చేది. అలాగే నీల్ ఫ్రెండ్స్‌తో కూడా నేను కలవలేకపోయేవాడిని. ఎంత ట్రై చేసినా వాళ్ళతో ఈక్వల్‌గా జాలీగా వుందామంటే కుదిరేది కాదు. అందులోనూ నీలిమ ఫ్రెండ్స్ నన్ను కావాలని ఓ వెధవ కింద చూస్తుండేవాళ్ళు. నాతో మాట్లాడేవాళ్ళే కాదు. రెండు మూడు నెల్లు ఇలా గడిచేసరికి తనొక్కతే ఫ్రెండ్స్‌తో మూవీస్‌కీ, గేమ్స్‌కీ, డ్యాన్స్ క్లబ్బులకీ వెళ్ళడం మొదలుపెట్టింది. ఇంకా ఏమేం చేసేదే నాకు తెలీదు.

ఓరోజు ఈవెనింగ్ వెళ్ళేసరికి ఇంట్లో లేదు. ఫ్రిజ్ మీద ఓ నోట్ అంటించి వుంది. 'నేను ఫ్రెండ్స్‌తో మూవీకి వెడుతున్నా. డిన్నర్ చేసి కాసేపు తిరిగొస్తా' అని. అసలే వర్క్‌లో ఆరోజు బాగా చీవాట్లు తినివుండడంతో అది చూట్టంతోనే నాకు ఒళ్ళు మండిపోయింది. తినటానికి ఫ్రిజ్‌లో కూడా ఏమీ లేదు. ఆ కోపంలో పొటేటో పేకెట్ ఒకటి ఖాళీ చేశా. ఓ పెద్ద గిన్నెడు ఐస్‌క్రీం తిన్నా. టీవీ ఎదురుగా కూర్చుని మూవీ చూశా. నీలిమ వచ్చేవరకూ అలాగే కూర్చున్నా. పదకొండున్నరకి వచ్చింది. చూడ్డంతోనే నాకు వూనకం వచ్చింది. లోపలికి వచ్చీ రావటంతోనే జుత్తు పట్టుకున్నా. తెలుగులోనే ఛడామడా తిట్టా. తను ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ఒకే ఒక్క చూపు చూసింది. తలుపు తీసుకుని బయటికెళ్ళింది.

నాలుగు రోజుల్లో డైవోర్స్ పేపర్లు వచ్చాయి. నేను ఆవేశంగా ఒక లాయర్ దగ్గరికి వెళ్ళా. అతను అన్నీ చూశాడు. నా దగ్గర డబ్బు ఎంత వుందో లెక్క కట్టించాడు. బాగానే సేవ్ చేశా. మొత్తం పన్నెండు వేల డాలర్లు వుంది బ్యాంక్‌లో, స్టాక్స్‌లో కలిపి. నీలిమ వర్క్ చేస్తున్నా తన శాలరీ నుంచి నాకేం ఇవ్వలేదు. కొన్నాళ్ళాగి అడుగుదాం అనుకుంటుండగానే ఇలా జరిగింది. లాయర్ ఖర్చులు ఆరువేలు. మూడు నెలల్లో కోర్టుకెళ్ళడం, డైవోర్స్ డిక్రీ కావడం జరిగిపోయాయ్. ఈ విషయం ఇంటికి రాయలేదు. కాని ఎలా తెలిసిందో గాని వాళ్ళకే తెలిసింది. ఊళ్ళో వాళ్ళందరూ హేళనగా మాట్లాడుతున్నారట. శాడిస్ట్ వెధవలు. పెళ్ళిలో మమ్మల్ని చూసిన వాళ్ళందరూ ఏడ్చిన ఏడుపులు తగిలినయ్.

ఇన్-లాస్ మిలియన్ల ఆస్తిలో ఒక్క డాలర్ చేతికి రాలేదు. అడిగితే–'అంతా మీదేగా, స్టాక్ మార్కెట్ ఇంత బాగా పైకి వెళ్తున్నప్పుడు తీయడం మంచిది కాదు' అంటూ కాలం గడిపేశారు.ఇలా ఆర్నెల్లలోనే అంతా ఐపోతుందనుకుంటే కనీసం వాళ్ళ ఇంట్లో వున్న ఎక్స్‌పెన్సివ్ వస్తువులైనా కొట్టుకొచ్చేవాడిని కదా! ఛత్! ఇండియా నుంచి వచ్చేసి ఎంత కాలం ఈ దేశంలో వున్నా తెలుగు వాళ్ళకి కొంత నీతి నియమాలు వుంటాయనుకున్నా గాని మరీ ఇంత మెటీరియలిస్టిక్‌గా, ఇమ్మోరల్‌గా వుంటారని కల్లో కూడా అనుకోలేదు. నాకు ఇంకా ఎవరూ దొరక్క చేసుకున్నానా ఈ బొగ్గు సుందరిని? నీళ్ళేగా ఇంకొకరితో కాబోతున్న పెళ్ళిని చెడగొట్టి కాళ్ళావేళ్ళా పడింది? విశ్వాసఘాతకులు. పోన్లే అని చేసుకుంటే చివరికి ఆస్తి దక్కలేదు, గ్రీన్ కార్డూ రాలేదు. పైగా లాయర్‌కి ఆరు వేల డాలర్ల అర్పణం. మొత్తం మీద ఈ ట్రాన్సాక్షన్‌లో బోలెడు నష్టం మిగిలింది. వాళ్ళని ఆస్తిలో భాగం కోసం 'సూ' చేయమంటే ఆ లాయర్ వెధవకి ఎంత నవ్వొచ్చిందీ! ఇంక వాళ్ళ జోలికి వెళ్ళకుండా బుద్ధిగా ఇంకెవర్నయినా చూసి పెళ్ళి చేసుకోమని ఓ ఉచిత సలహా కూడా పడేశాడు యూస్ లెస్ ఫెలో.

ఇంత లాస్‌ని త్వరగా రికవర్ చేసుకోవడానికి ఒకటే మార్గం. ఇక్కడ ఉద్యోగం చేస్తున్న ఓ పిల్లని చూసి అర్జెంట్‌గా పెళ్ళి చేసుకోవడం. ఇండియా వెళ్ళి మళ్ళీ వెతుక్కోవటం అంటే కథ మొదటికి వచ్చినట్టే. ఇంకొన్ని నెలల టైం వేస్టవుతుంది. ఐతే ఒకసారి అనుభవం అయ్యింది కదా! ఇక్కడే పెరిగిన వాళ్ళ జోలికి మాత్రం వెళ్ళకూడదు. మరి, ఇండియా నుంచి వచ్చి ఇక్కడ మంచి జాబ్ చేస్తూ ఇంకా పెళ్ళికాని వాళ్ళు దొరకటం ఎలాగ? ఆ సమస్య కూడా చాలా తేలిగ్గా పరిష్కారం అయిపోయింది. నేను భలే అదృష్టవంతుడినని కాలేజ్‌లో ఎప్పుడూ ఏడుస్తుండే వెధవలు వాళ్ళకి తెలీకుండానే వచ్చి నిజం చెప్తారనుకుంటా. లేకపోతే ఎప్పటికప్పుడు తప్పతానో పాసవుతానో చెప్పలేని పరిస్థితుల్లో బొటాబొటీ మార్కుల్తో పాసవుతూ ఎం.ఏ. చేసి ఓ ఫ్రెండ్ దగ్గరికి హైదరాబాద్ వెళ్ళటమేమిటి? వాడి సలహా మీద మూడు నెలలు కంప్యూటర్ కోర్స్ చేయటం, అంతలోనే ఆ కోర్స్ ఇచ్చిన వాడి ఫ్రెండ్ ఫ్రెండ్స్ అమెరికాలో పెట్టిన కన్సల్టింగ్ కంపెనీలో జాబ్ ఇవ్వటం ఏమిటి? ఎవరికైనా చెప్పినా నమ్మటం కష్టం. ఇంత అదృష్టం వున్న నేను నీలిమతో పెళ్ళి విషయంలో ఎందుకు దెబ్బ తిన్నానో ఇప్పటికీ నాకు అర్ధం కాదు.

లోకల్ తెలుగు అసోసియేషన్ వాళ్ళు రెండు వారాల క్రితం ఓ పార్క్‌లో పిక్నిక్ ఏర్పాటు చేశారు. సామాన్యంగా ఇలాంటి వాటికి వెళ్ళటం ఇష్టం వుండదు నాకు. నా ఫ్రెండ్ సుధాకర్ ఈ పిక్నిక్ గురించి చెప్తూ ఇమిగ్రేషన్ లాయర్ ఒకతను అక్కడికి వస్తున్నాడు, అతను ఇదివరకు చాలా మంది తెలుగువాళ్ళకి త్వరగా ఇమిగ్రేషన్ వచ్చేట్లు చేశాడు అని చెప్పటంతో 'సరే! నేనూ పిక్నిక్‌కి వచ్చి అతనితో మాట్లాడతానన్నా. చాలా మంది వచ్చారు పిక్నిక్‌కి. ఇక్కడే సెటిలైపోయిన కొడుకులు

కూతుళ్ళతో వుండటానికి వచ్చిన ముసలివాళ్ళ దగ్గర్నుంచి నిన్నగాక మొన్న ఈ దేశానికి వచ్చిన వాళ్ళ వరకూ రకరకాల వాళ్ళు. నా గుర్తొచ్చింది

వీళ్ళని చూస్తే. కోతుల్లా గెంతుతూ, పరుగెత్తుతూ, చెట్లెక్కుతూ పిల్లలు. జిరాఫీల్లా ఆకాశం వంక చూస్తూ ఏదో ఆలోచిసతూ ఇంకేదో లోకంలో వున్న వాళ్ళు కొందరు. ఒకావిడ సింహం లాగా అటూ ఇటూ హడావిడిగా ఎవరెవరు ఎక్కడెక్కడ ఏం వస్తువులు వుంచారో ఎవరు బార్ బి క్యూ చెయ్యాలో ఎవరు వాలీబాల్ నెట్‌లు కట్టాలో ఆర్డర్స్ జారీ చేస్తూ తిరుగుతూ వుంది. మగవాళ్ళు నిక్కర్లేసుకుని గుంపులు, గుంపులుగా రకరకాల గేమ్స్ ఆడుతూ తిరుగుతూ పరుగెత్తుతూ లేళ్ళలా వున్నారు. చిన్న, చిన్న గ్రూపుల్లో కూర్చుని కబుర్లు చెప్పకుంటున్న ఆడాళ్ళని చూస్తుంటే జట్లు జట్లుగా గడ్డి మేసే జీబ్రాలు గుర్తొచ్చినయ్.



వాళ్ళల్లో ఒకావిడ నావంక అదే పనిగా చూస్తున్నట్టుగా అనుమానం. మళ్ళీ నేను తనవంక సూటిగా చూస్తే ఎటో చూసింది. ఈమధ్యనే ఇండియా నుంచి వచ్చినట్టుంది వాలకం. నన్ను పరీక్షగా చూడాల్సిన అవసరం ఎవరికుంది? నేను కాలేజ్‌లో వుండగా అక్కడున్న వాళ్ళందర్నీ నేను ఎరుగుదును. ఆ కనెక్షన్ కాదు. ఈ వూళ్ళో నా చుట్టాలెవ్వరూ లేరు. ఓ పజిల్లా వుంది. అంతలో నా ఫ్రెండ్ సుధాకర్ వచ్చాడు. వాడు నాకు కాలేజ్‌లో రెండేళ్ళు సీనియర్. నాకన్నా ఏడాది ముందుగా అమెరికా వచ్చాడు. అప్పట్నుంచీ డిట్రాయిట్‌లోనే వుంటున్నాడు. ఆవిడెవరో వాడికి తెలిసుండవచ్చు. వాడిని అడిగాను. తెలియదట, వాళ్ళావిడకి తెలుసేమో కనుక్కుంటానన్నాడు. సమాచారం మోసుకొచ్చాడు. ఆ అమ్మాయి పేరు సంధ్య. ఆర్నెల్ల క్రితం ఇండియా నుంచి వచ్చింది. ఇక్కడే జాబ్ చేస్తోందట.

హటాత్తుగా గుర్తొచ్చింది నాకు. నీలిమతో నాకు పెళ్ళికావడానికి ముందు సెటిల్ చేసుకున్న సంబంధం ఆ అమ్మాయితోనే! అప్పటికే అమెరికాలో జాబ్ వచ్చిందనీ, వీసా కూడా వచ్చివుందనీ చెప్పారు. ఇక్కడికే వచ్చిందన్నమాట. ఆర్నెల్ల క్రితమే వచ్చిందంటే ఇంకా పెళ్ళయి వుండదు. అలాగయితే నా రొట్టె విరగి నేతిలో పడ్డట్టే.

ఉత్సాహంగా వెళ్ళి పలకరించాను "సంధ్య గారూ! హౌఆర్ యూ డూయింగ్" అంటూ. "ఫైన్" అంది. "మీరిక్కడ వుండడం నాకు చాల సర్‌ప్రైజింగ్‌గా వుంది" అని నేనవర్నో గుర్తు చేశా ఎందుకైనా మంచిదని. మంచి మూడ్‌లో వున్నట్టుంది. చక్కగా నవ్వుతూ మాట్లాడుతోంది. అన్ని విషయాలు కదపడానికి ఇదే మంచి అవకాశం. "ఈ పార్క్ చాలా సీనిక్ గా వుంది, అలా నడుస్తూ మాట్లాడుకోవచ్చు వస్తారా?" అని అడిగా. "ఇక్కడ ఏమీ తోచడం లేదు. అలాగే పదండి" అని బయల్దేరింది. చూస్తే ఇంకా ఎవరూ ఫ్రెండ్స్ అయినట్టు లేదు. చెట్ల మధ్యగా వాకింగ్ ట్రెయిల్ వుంది. దాని మీద పక్క పక్కన నడుస్తున్నాం. అక్కడక్కడా ఆకులు రాలి వున్నాయి. వాటి మీద మా అడుగులు పడుతుంటే మ్యూజిక్ వినపడుతోంది. ఆ మ్యూజిక్కి చెట్లు తలలూపుతున్నాయి. నా గుండె ఎక్సైట్‌మెంట్‌తో పరుగులు తీస్తోంది. నా అదృష్టాన్ని నేనే నమ్మలేకపోతున్నా. మధ్యలో నీలిమ రాకుండా వుంటే ఆర్నెల్ల క్రితం ఈ సంధ్యకీ, నాకూ పెళ్ళయి వుండేది. ఇన్నాళ్ళు మంచి వర్క్ చేస్తుంది గనక ఈపాటికి ఇద్దరి శాలరీస్‌తో ఈజీగా ఇంకో పది వేలు సేవ్ చేసి వుండేవాళ్ళం. ఎంత పొరపాటు జరిగింది! వీసా కోసం ఆశపడి బంగారు బాతుని పారేసుకున్నా గదా! ఏమైనా గాని ఆ పొరపాటుని దిద్దుకునే ఆపర్ట్యూనిటీ నన్ను వెతుక్కుంటూ వచ్చింది. లేకుంటే ఇంత అమెరికాలో ఇద్దరం ఒకే వూళ్ళో వుండటం ఎలా జరుగుతుంది?

పక్కనించి ఏదో వినపడి ఈలోకంలోకి వచ్చిపడ్డా. "ఒక్కరే వచ్చారేమిటి? మీ మిసెస్‌కి రావటానికి కుదర్లేదా?" అంటోంది సంధ్య. ఏం చెప్పాలో అర్థం కాలేదు ఒక్క క్షణం. అదంతా ఓ లాంగ్ స్టోరీ. ఆ డెవిల్‌తో నా లైఫ్ నరకం అయింది. దానికి మోరల్స్ లేవు. అసలు ఇక్కడ పెరిగిన వాళ్ళంతా అంతే. ఆ వైఫ్‌నీ, దాంతో లైఫ్‌నీ భరించలేక డైవోర్స్ ఇచ్చేశా. ఇప్పుడు నేను సింగిల్ అని చెప్పా. ఆశ్చర్యంగా చూసింది. కాదు, ఆ చూపులో ఇంకా ఏదో వుంది. ఒక మెరుపు చూశానా?

ఏమైనా ఇదే సరైన సమయం. ఎన్నో పని నేనముకుంటున్న విషయం గురించి కూడా చెప్పేస్తే పోతుంది. చూడండి. పాస్ట్ ఈజ్ పాస్ట్. అసలు మీతో నా మ్యారేజ్ కావాల్సింది. డబ్బుకి ఆశపడి మా ఫాదర్ అది కేన్సిల్ చేసి నీలిమతో సెటిల్ చేశాడు. అప్పటికి నేనెంతగానో చెప్పి చూశా. అయితే ఆయన ఎవరి మాటా వినే రకం మనిషి కాదు.

## తెలుగులో మళ్ళీ మనీషా కోయిరాలా

మహేష్ భట్ దర్శకత్వంలో 'క్రిమినల్' సినిమాలో నాగార్జునతో కలిసి నటించి తెలుగు ప్రేక్షకులకి తన నాజూకు అందాలని రుచి చూపించిన మనీషా కోయిరాలా మళ్ళీ తాజాగా నాగార్జునతో కలిసి మరో సినిమా చెయ్యబోతోంది. తెలుగులో అందులోనూ తన ప్రియమిత్రుడు నాగ్‌తో కలిసి చెయ్యాలంటే తనకి చాలా ఇష్టమని చెప్తోంది మనీషా.



## రాశి పట్టు

ఇప్పటి దాకా పది తెలుగు సినిమాలు, పన్నెండు తమిళం, రెండు హిందీ సినిమాలు చేసి సక్సెస్ 'ఫుల్' హీరోయిన్ అని పేరు తెచ్చుకున్న రాశి ప్రస్తుతం ఎంత బిజీగా ఉందంటే ఒక్కోసారి తన సినిమాలకి డబ్బింగ్ చెప్పేంత తీరిక కూడా ఉండట్లేదట. అయితే ఆ సినిమాలకి డబ్బింగ్ చెప్పిన వాళ్లు సరిగ్గా చెప్పక పోవడంతో ఇక మీదట సరిత చేత గాని, శిల్ప చేత గాని డబ్బింగ్ చెప్పించాలని పట్టు పడతానంటోంది. మొత్తానికి డబ్బింగ్ ఆర్టిస్టులకి మంచి రోజు లొస్తున్నాయన్నమాట.

ఆ సంబంధం చేసుకోకపోతే విషం తాగి ఛస్తానని బెదిరించాడు. అలాంటి పరిస్థితుల్లో ఏం చేస్తాం చెప్పండి! అలా జరిగిపోయింది అన్నా. సంధ్య ఏమీ మాట్లాడలేదు. నావంక అలా చూస్తూ వుండిపోయింది. బాక్‌గ్రౌండ్ ప్రిపరేషన్ పూర్తయినట్టే. ఇక పంచ్ లైన్ మిగిలి వుంది. మెల్లిగా డెలివర్ చేశా. జరిగిందంతా ఓ డ్రీమ్ అనుకోండి. అనుకోకుండా మళ్ళీ ఇద్దరం ఒకచోట కలిశాం. ఇండియాలో జరగాల్సిన మ్యారేజ్ అమెరికాలో జరుగుతుంది. మీ వాళ్ళకి సంబంధాలు వెదకాల్సిన పని వుండదిక. ఈ వీకెండ్ టెంపుల్‌కి వెళ్ళి మ్యారేజ్ చేసుకుందాం అన్నా.

అప్పటికి ఆమె మాట్లాడలేదు. షాక్‌లో వుందనుకుంటా. అప్పుడు ఆమెని చూస్తుంటే ఎప్పుడో ఏదో తెలుగు కవితలో ఒక ఎక్స్‌ప్రెషన్ గుర్తొచ్చింది. ఆమె విచ్చుకోవడానికి సిద్ధమౌతున్న పొద్దుతిరుగుడు పువ్వో లేక బద్దలు కాబోతున్న అగ్నిపర్వతపు నవ్వో!

సంధ్య పక్కన నిలబడితే నకు కవిత్వం వచ్చేస్తుందంటే నేను తన పక్కన వున్నందుకు తనక్కూడా ఎంతో ఆనందంగా వుండాలి మరి. మెల్లిగా తన కుడి. చేతిని నా చేతుల్లోకి తీసుకున్నా. ముద్దు పెట్టుకోవడానికి పెదాల దగ్గరికి తీసుకున్నా. మిగిలిన విషయాలు ఎలా వున్నా మగాడే చొరవ తీసుకోవాలన్న రొమేన్స్ సంగతులు చాలా నేర్చుకున్నా.

ఒక్కసారిగా తుళ్ళిపడ్డట్టు చేతిని లాగేసుకుంది. రొప్పుతోంది. మొహమంతా చెమట! పెదాలు కంపిస్తున్నాయి. ఒక్క మాట కూడా మాట్లాడలేదు. బహుశః ఇలాంటి అనుభవం మట్టమొదటి సారి అయ్యుంటుంది. రీ ఎష్యూరెన్స్‌కి చిన్నగా నవ్వుతూ చేతిని మళ్ళీ తీసుకోబోయా. అంతే.

ఎదురుగా వున్న పెద్ద చెట్టు విరిగి నా నెత్తిన పడ్డట్టు అన్పించింది. సుడిగాలి వచ్చి నన్ను చుట్టేసి వుక్కిరిబిక్కిరి చేసినట్టయింది. పక్కనే వున్న లేక్‌లో నీళ్ళన్నీ ఒక్కసారిగా ఎగిరి వచ్చి నన్ను ముంచేసినట్టన్పించింది.

"ఛీ! చెయ్యి వదులు స్టుపిడ్! ఫూల్..ఏదో అంటోంది. నాకు కళ్ళు తిరుగుతున్నాయి. మెదడుకి ఆక్సిజన్ అందటం మానేసింది. "ఏమైంది సంధ్యా?" అంటూ మెల్లగా సర్ది చెప్పబోయా.

"నోర్ముయ్ దుర్మార్గుడా! చేసిందంతా చేసి ఇంకా కాకమ్మ కబుర్లు చెబుతున్నావా? నీలాంటి చవటని నేను కాదు కదా సెల్ఫ్ రెస్పెక్ట్ వున్న ఏ ఆడదీ చేసుకోదు. ఎంత ధైర్యం నీకు ఇప్పుడు సంగనాచిలా దొంగ కూతలు కూయడానికి? నీలో ఏం చూసి నేన్నిన్ను పెళ్ళి చేసుకోవాలి? నాదగ్గర ఈ మాటలు అన్నావు గనక ప్రాణాలతో మిగిలి వెళ్ళనిస్తున్నా. మావాళ్ళు గనక ఇక్కడ వుండి వుంటే ఈపాటికి నీ తల బద్దలు కొట్టేవాళ్ళు. నీలాంటి వాళ్ళ మొహం చూడడమే పాపం.. ఇంకా ఏమేమో అరుచుకుంటూ వెళ్ళిపోయింది అక్కడ నుంచి. నాకు కోపం ముంచుకొచ్చింది. పరుగెత్తుకెళ్ళి పట్టుకుని రెండు లెంపకాయ కొడదామనిపించింది. అంతమంది తెలుగు వాళ్ళు అక్కడ బొమ్మల్లా నిలబడి చూస్తుండకపోతే అంతపనీ చేసుండేవాడిని. ఎంత ఘోరమైన అవమానం! జీవితంలో ఎప్పుడూ ఎవరిచేతిలోనూ ఇలా తిట్లు తినలేదు. అందులోనూ ఒకప్పుడు నేను పెళ్ళి చేసుకోబోయి మానేసిన ఆడది! ఎంత పొగరు దానికి? ఎంత మిడిసిపాటు? పోనీలే అని జాలిపడి నేను పెళ్ళి చేసుకుంటానంటే చెప్పుచ్చుకు కొట్టినట్టు మాట్లాడుతుందా? నామీద అంత కోపం వుంటే నాతో ముందు సరదాగా ఎందుకు మాట్లాడినట్టూ? నన్ను ట్రిక్ చేసి అందరిముందు ఇలా అవమానించాలని చేసిందా? హమ్మ! ఎంత ప్లాన్ వేసిందీ! చూడ్డానికి అమాయకంగా కనిపిస్తుంది గాని ఎంత గడుసుది? ఇంకా నయం దాన్ని పెళ్ళి చేసుకున్నాను కాను. అదృష్టవంతుణ్ణి.

..........................

ఇదీ జరిగిన విషయం. ఇక ఇప్పుడు కర్తవ్యం ఏమిటి? సంధ్యకి ఇంక పెళ్ళి కాకుండా చేయడం పెద్ద కష్టం కాదు. ఛండాలమైన పుకార్లు లేపి అమెరికా అంతా ప్రచారం చేయవచ్చు. ఇక్కడ్నించి అవి ఆటోమాటిగ్గా ఆంధ్రాకి పాకిపోతాయి. కాని దానివల్ల నాకు ఉపయోగం ఏమిటి? అసలు ఈ కథ ఇలా ఎందుకు జరిగింది?


దీనంతటికీ బాధ్యత సంధ్యదేనా? నేనూ గ్రీడీగా, మరీ సెల్ఫ్ సెంటర్డ్‌గా బిహేవ్ చేసి వుండొచ్చా?

కాని నా బిహేవియర్ మిగిలిన వాళ్ళకంటే ఏమీ డిఫరెంట్‌గా వున్నట్టు లేదే!

నీ లెటర్ కోసం ఎదురు చూస్తుంటాను.

-నీ పాత మిత్రుడు

-ప్రకాష్



## తారల సైడు బిజినెస్

కోకోకోలా కంపెనీ వాళ్ల కాంట్రాక్టుతో బాగా లాభ పడిన కరిష్మాకపూర్‌ని చూసి, మనీషా కోయిరాలా కూడా రంగంలో దిగి పెప్సీకోలాకి, ఫోజు లివ్వబోతోంది. ఇంతకు ముందు పెప్సీకి ఐశ్వర్యారాయ్ కూడా పని చేసింది. వ్యాపారంలో పోటీ కాదు కానీ ఆటగాళ్లు (ముఖ్యంగా క్రికెటర్లు), తారలూ బానే సంపాదించుకొంటున్నారు.